ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 21.08.2024 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రాంతీయ వలయ రహదారి ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి భూసేకరణ వేగిరపరచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
2. రాష్ట్రంలో రైతుల డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు పోరాటం చేస్తే అండగా నిలుస్తామని బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు అన్నారు.
3. కోల్ కత్తా జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్యకు నిరసనగా రాష్ట్రంలో ప్రభుత్వ బోధనాసుపత్రులలో జూనియర్ డాక్టర్లు, సీనియర్ వైద్యులు కొన్ని ప్రత్యేకమైన వైద్య సేవలను, అవుట్ పేషెంట్ సేవలను ఈరోజు బహిష్కరించారు.
4. ఎల్లుండి దేశ వ్యాప్తంగా మొట్ట మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవం 2024 జరుపుకుంటారు.

CM RRR REVIEW

రీజనల్ రింగ్ రోడ్డు (RRR) కోసం చేపడుతున్న భూ సేకరణ వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు (RRR) కోసం చేపడుతున్న భూ సేకరణ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఈ రోజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విషయంపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, RRR ప్రగతిపై సంబంధిత కలెక్టర్లతో రోజువారీ సమీక్ష చేయాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. దక్షిణ భాగం సంగారెడ్డి-ఆమన్‌గల్-షాద్ నగర్-చౌటుప్పల్ లోనూ భూ సేకరణ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రహదారి విషయంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని అదే సమయంలో పనులు కొనసాగించాలన్నారు. భవిష్యత్తు అవసరాల ప్రాతిపదికగా అలైన్మెంట్ ఉండాలని, క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి తాను సూచించిన మార్పులకు అనుగుణంగా సమగ్ర నివేదిక పారదర్శకంగా అందించాలని ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.

PN

KTR

రైతులు తమ డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించే పోరాటంలో పార్టీ శ్రేణులు, నాయకులు అండగా వుంటారని బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు అన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ భేషరతుగా 2 లక్షల రూపాయల రుణ మాఫీ డిమాండ్ ను సాధించేందుకు అన్ని మండలాల్లో పార్టీ ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తుందని చెప్పారు. ప్రభుత్వం కనుక సానుకూలంగా స్పందించకపోతే, జైల్ భరో

కార్యక్రమానికి కూడా పార్టీ పిలుపునిస్తుందని చెప్పారు. రుణ మాఫీ విషయంలో తమను మోసం చేసినందుకు రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వున్నారని చెప్పారు. ఇలా ఉండగా, మహబూబ్ నగర్ జిల్లా ఉట్కూర్ మండలంలోని రైతులందరికీ రుణ మాఫీ మొత్తాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఎస్.బి.ఐ నారాయణపేట్  బ్రాంచ్ వద్ద గుమిగూడటంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

PTC/MBNR

BOYCOTT

రాష్ట్రంలో ప్రభుత్వ బోధనాసుపత్రులలో జూనియర్ డాక్టర్లు, సీనియర్ వైద్యులు కొన్ని ప్రత్యేకమైన వైద్య సేవలను, అవుట్ పేషెంట్ సేవలను బహిష్కరించారు. కోల్ కత్తాలో అత్యాచారం, హత్యకు గురైన వైద్యురాలికి న్యాయం చేయాలని, కేంద్ర పరిరక్షణ చట్టం అమలు చేయాలని కోరుతూ  వారు డిమాండ్ చేశారు.  దీంతో వైద్య సేవలకు ఈరోజు ఏడవరోజున కూడా అంతరాయం కలిగింది. ప్రభుత్వ ఆసుపత్రులలో భద్రతను కట్టుదిట్టం చేయవలసిన అవసరం గురించి, అలాగే అత్యాచారం, హత్యకు గురైన కోల్ కత్తాలో ట్రైనీ డాక్టర్ కు న్యాయం జరగాలని వారు హైదరాబాద్ మెట్రో రైల్ లో ప్రయాణికులకు వైద్య విద్యార్థులు వివరించారు. అనంతరం వారు పంజగుట్ట నిమ్స్ ను సందర్శించి, సీనియర్ డాక్టర్లతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. నిన్న కేంద్ర మంత్రి జె.పి.నడ్డాతో చర్చ జరిపిన అనంతరం రెసిడెంట్ డాక్టర్ల సంఘం సమాఖ్య ఈ సమ్మెను విమరించాలని నిర్ణయించినప్పటికీ డాక్టర్లు సమ్మెను కొనసాగిస్తున్నారు.

DESK

T-FIBER

తెలంగాణలో టి-ఫైబర్ కు 1779 కోట్ల రూపాయల దీర్ఘకాల వడ్డీ రహిత రుణాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు టి-ఫైబర్ తదితర అంశాలకు సంబంధించి సమర్పించిన నాలుగు ముఖ్యమైన అంశాలకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ నాలుగు ముఖ్యమైన అంశాలను పేర్కొంటూ శ్రీధర్ బాబు రాసిన లేఖకు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించారు. భారత్ నెట్ ఫేస్ 2 ప్రాజెక్టు అమలుకు రాష్ట్ర చోదక అమలు నమూనాను అనుసరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి చెప్పారు. 10 వేల 787 గ్రామ పంచాయితీలు, వాటికి సంబంధించిన మండలాలు, జిల్లాలను అనుసంధానిస్తూ – టి-ఫైబర్ ప్రాజెక్టు అమలవుతుంది. హైదరాబాద్ లో స్వదేశీ పరిజ్ఞానంతో కూడిన నెట్ వర్క్ ఆపరేషన్ సెంటర్ ఏర్పడుతుంది.

DESK

పెద్దపల్లి

డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు ఇన్ ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉంటూ పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచించారు. ఈరోజు మంథని ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని శ్రీధర్ బాబు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు.

పిటిసి పెద్దపల్లి

జూపల్లి కృష్ణారావు

మహబూబ్ నగర్ జిల్లాలో చేపట్టిన పర్యాటక అభివృద్ధి పనులన్నిటిని నిర్దేశించిన సమయంలో గా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారుల ను ఆదేశించారు. మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయంలో జిల్లా పర్యాటక శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, పర్యాటక శాఖ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి పిల్లలమర్రి, మినీ ట్యాంక్ బండ్, పాత కలెక్టరేట్ పరిధిలో నిర్మాణంలో ఉన్న 3 స్టార్ హోటల్, ఎకో పార్కులో చేపట్టాల్సిన పనులపై సమీక్షించారు .

స్ట్రింగర్ మహబూబ్ నగర్

రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ, దవాఖానకు వచ్చే రోగులకు సంబంధించిన అన్ని వైద్య పరీక్షలు.. వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లాలోని ముస్తాబాద్ మండలం పోత్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ - వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందని, వైద్యులు, సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

DGP

శిక్షణలలో వున్న సబ్ ఇన్స్పెక్టర్లు పౌరుల పట్ల సత్ ప్రవర్తనతో మెలగాలని, బాధితులకు సానుభూతితో సేవలందించాలని పోలీస్ డైరెక్టర్ జనరల్ జితేందర్ సూచించారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రస్తుతం శిక్షణలో వున్న 547 మంది సబ్ ఇన్స్పెక్టర్లను ఉద్దేశించి డిజిపి ప్రసంగించారు. పోలీస్ సేవను ఇష్టంగా చేయడం అలవాటు

చేసుకోవాలని కోరారు. ఎంతో కాలం సేవలందించే అవకాశం వున్న పోలీస్ వృత్తిని బాధ్యతగా నిర్వహించాలని అన్నారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ – డిజిపికి స్వాగతం పలికారు.

PN

CS Santhi Kumari

వినాయక చవితి పర్వదిన నేపథ్యంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రజలను కోరారు. మట్టి గణపతి విగ్రహాల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లను సచివాలయంలో ఈ రోజు ఆమె ఆవిష్కరించారు.

పి.ఎన్

SPACE DAY

దేశ వ్యాప్తంగా ఎల్లుండి మొట్టమొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవం 2024 జరుపుకుంటారు. చంద్రమండలాన్ని తాకుతూ జీవితాలను స్పృశించడం... భారత అంతరిక్ష గాథ అన్న అంశంతో ఈ సంవత్సరం ఈ వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా కొత్త ఢిల్లీలోని భారత మండపంలో జరిగే ప్రధాన కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము ప్రారంభోత్సవం చేస్తారు. కొత్త ఢిల్లీలో ఈరోజు అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... గత సంవత్సరం ఇదే రోజున చంద్రయాన్-3 యాత్ర సురక్షితంగా ముగిసిందని, విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై దిగిందని చెప్పారు. దీంతో మన దేశం చంద్రునిపై కాలు మోపిన నాల్గవ దేశమైందని, దక్షిణ ధృవంపై వాలిన తొలి దేశమైందని తెలిపారు.

NSD

KILLED

ఆంధ్ర- ఒడిషా సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టుల రక్షణ బృందం కమాండర్ గా పనిచేసిన ఒక మహిళను పోలీస్ ఇన్ ఫార్మర్ గా అనుమానించి సిపిఐ మావోయిస్టు కార్యకర్తలు చంపివేశారు. హైదరాబాద్ ఇ.సి.ఐ.ఎల్ సమీపంలోని బాలాజీ నగర్ కు చెందిన నీల్సో అలియాస్ బంటి రాధ అనే పల్లెపాటి రాధను మావోయిస్టులు చంపివేయడం గురించి ఒక ప్రకటనను ఆంధ్ర – ఒడిషా ప్రత్యేక జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ విలేకర్లకు అందజేశారు.

PN

HYDRAA

హైదరాబాద్ విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ సంస్థ హైడ్రా – కొన్ని ఎంపిక చేసుకున్న భూ ఆక్రమణలపైనే చర్య తీసుకుంటోందని, కాంగ్రెస్ నాయకుల ఆక్రమణలపైన కూడా చర్య తీసుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ పార్టీ నాయకుల అక్రమ కట్టడాల జాబితాను బి.ఆర్.ఎస్ ప్రతినిధి మన్నె కిషాంక్ వివరిస్తూ... కాంగ్రెస్ పార్టీ నాయకుల అక్రమ కట్టడాలపై హైడ్రా చర్య తీసుకోవడం లేదని విమర్శించారు.

DESK

**WEATHER:** Heavy rain is likely to occur at isolated places in KomaramBheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jagtial, Rajanna Sircilla, Karimnagar, Peddapalli, Vikarabad, Sangareddy, Medak, Kamareddy, Mahabubnagar, Nagarkurnool and Wanaparthy districts of Telangana during the next 24 hours. Meteorological Centre said in its daily weather report today that same situation is likely to prevail in Adilabad, KomaramBheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jagtial, Rajanna Sircilla, Karimnagar, Peddapalli and Kamareddy districts of the State in the next 48 hours. Southwest monsoon has been normal in